# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 268 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | నవంబర్ | 7-11-2024 | వెల : .రూ. 5.0



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





# ప్రెసిడెంట్ గా... ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

న్యూయార్క్,నవంబర్6,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని

-మిగతా 2 లో



## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

నవంబర్6,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం

-మిగతా 2 లో



## సైబర్ నేరస్థులతో జాగ్రత్త

- ఆదమరిస్తే ఉన్నదంతా దోచేస్తారు
- సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్ లో శ్రీధర్ బాబు
- సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయన్న సిపి ఆనంద్

నవంబర్6,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్, టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 హ్యాక్ 2.0ను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.

-మిగతా 2 లో



## జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

. పోటాపోటీగా బిజెపి,కాంగ్రెస్ ప్రచారం

రాంచీ, జార్ఖండ్‌లో ఉన్నవి 81 సీట్లే. అక్కడ రెండువిడతల్లో ఈనెల 13, 20 తేదీల్లో పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించుకుంది. దీంతో ప్రచారహోరు సాగుతోంది. ఆదివాసులను విస్మరించినందునే అధికారాన్ని చేజార్చుకున్నానని బీజేపీ నమ్ముతున్నందున ఈ మారు వారి ఓట్లను సైతం అధికంగా కొల్లగొట్టేందుకు విశేషమైన ప్రయత్నం చేస్తోంది. జార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని

-మిగతా 2 లో

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం



- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు

నవంబర్6,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్, ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన

-మిగతా 2 లో



## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

న్యూఢిల్లీ, అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను

-మిగతా 2 లో



## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

హైదరాబాద్, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది

-మిగతా 2 లో



## ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు

ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

వాషింగ్టన్, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు.

-మిగతా 2 లో

# హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్, బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం

-మిగతా 2 లో



# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

(మొదటి తరువాయి)

పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది.

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

(మొదటి తరువాయి)

ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్టక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

(మొదటి తరువాయి)

లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు.

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

(మొదటి తరువాయి)

చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క..

## ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు

(మొదటి తరువాయి)

వారితో పాటు న్యాయవాది అయిన సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మైక్ క్లాన్సీపై విజయం సాధించారు. ఈ సరికొత్త విజయంతో సమోసా కాకస్ అంటే ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్‌లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరింది. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచి, ఏడోసారి విజయం సాధించారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు. ఇక భారత సంతతికి చెందిన మరో నేత రాజా కృష్ణమూర్తి హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో విజయం సాధించారు. ఇల్లినోయీ 8వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి ఆయన డెమోక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రత్యర్థి మార్క్ రిక్‌ను ఓడించారు. 2016లో తొలిసారి ఆయన అక్కడినుంచి ప్రతినిధుల సభకు వెళ్లారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని 7వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి ప్రమీలా జయపాల్ గెలుపొందారు. 2017 నుంచి ఆమె ఈ స్థానాన్ని నిలబెట్టుకొంటూ వస్తున్నారు. 59 ఏళ్ల ఆమె డెమోక్రటిక్ పార్టీలో శక్తిమంతమైన నేతగా ఇప్పటికే ఎదిగారు. కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి రో ఖన్నా పోటీలో నిలిచారు.

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

(మొదటి తరువాయి)

పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు.

## జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

(మొదటి తరువాయి)

అమలుచేస్తానని ప్రకటించిన ఆ పార్టీ దానినుంచి ఆదివాసులను మాత్రం మినహాయించింది. ఇందుకు పూర్తిభిన్నంగా జెఎంఎం ఆదివాసులకు 1932 నాటి ఖతియాన్ విధానం ఆధారంగా సర్నామత నియమావళి ని అమలుచేసి ఒక ప్రత్యేక ఆదివాసీ మత గుర్తింపునకు హామీ పడుతోంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఐదు ఎస్టీ రిజర్వుడు సీట్లనూ ఇండియా బ్లాక్ గెలుచుకున్న విషయం తెలిసిందే. జెఎంఎం-కాంగ్రెస్ కూటమి ఏలుబడిలో అన్ని రకాలుగా అన్యాయమైపోయిన ఆదివాసుల ప్రయోజనాలను పరిరక్షించేది తానేనని బీజేపీ చెబుతోంది. ఇక భూకుంభకోణంలో హేమంత్ సొరేన్ అరెస్టు, సుప్రీంకొరవతో విడుదల కావడం, హేమంత్ భార్య కల్పనా సొరేన్ తెరమీదకు రావడం ఇత్యాది పరిణామాలు నిజానికి జెఎంఎంకు కొత్తశక్తిని ఇచ్చాయి. మహిళా ఓటర్లను ఆమె బలంగా ఆకర్షించగలుగుతున్నదని అంటారు. అయితే, ఓబీసీలు, ఎగువకులాల ఓట్లు అధికంగా బీజేపీపక్షాన ఉన్నందున ఇండియా కూటమిని ఆదుకోవాల్సింది ప్రధానంగా రాష్ట్రజనాభాలో దాదాపు 27శాతంగా ఉన్న ఆదివాసులే. హేమంత్ సొరేన్ మీద కేసులు, అనంతరం చంపయ్ సొరేన్ బీజేపీలో చేరడం ఇత్యాది పరిణామాల మీద జార్ఖండ్ వాసులు ఏ తీర్పు ఇచ్చారో నవంబరు 23న తేలుతుంది.

## సైబర్ నేరస్థులతో జాగ్రత్త

(మొదటి తరువాయి)

అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ’సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. . ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు. ఐ

## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

సాధించారు. దీంతో ట్రంప్‌నకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం డొనాల్డ్ ట్రంప్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. చరిత్రాత్మక విజయం పొందిన నా మిత్రుడికి హృదయపూర్వక అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. ‘చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం’ అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. మరోవైపు ఎన్నికల ఫలితాలపై ట్రంప్ స్పందించారు. ఈ మేరకు ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తన గెలుపు రాజకీయ విక్టరీ అని పేర్కొన్నారు. అసాధారణ, శక్తివంతమైన తీర్పును అమెరికా ప్రజలు అందించినట్లు ట్రంప్ తెలిపారు. తమ జీవితాల్లో ఇదో ముఖ్యమైన రోజు అని ఓటర్లు భావిస్తారని ఆయన చెప్పారు. అమెరికా చరిత్రలో ఇది స్వర్ణయుగం కాబోతుందన్నారు. ఈ అత్యద్భుత విజయం అమెరికా ప్రజలకు చెందుతుందని, దీంతో అమెరికాను మరోసారి మళ్లీ ఉన్నతంగా నిలిపే అవకాశం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సేనేట్‌లోనూ తమ పార్టీ విజయం సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి జరిగిన గాయాలకు చికిత్స చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. బోర్డర్ సమస్యలను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.

# మైసిగండి దేవాలయ అభివృద్ధి కమిటీలో

## మండల ప్రజలను భాగస్వామ్యం చేయాలి

**-మండల నాయకులు - బీచ్యా నాయక్**

**కడ్తాల్ నవంబర్ 6,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని విలేకర్లు ఎర్పాటు చేసిన సమావేశంలో మండల నాయకులు, భక్తుడు బీచ్యా నాయక్ ఆద్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్న ప్రముఖ దేవాలయం మైసిగండి ఆలయ కమిటీని వెంటనే నియమించాలని కోరారు. కల్వకుర్తి తాలూకాలోని కడ్తాల్ మండలంలో అతిపెద్ద జాతర జరిగే మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన ప్రముఖ దేవాలయం మైసిగండి మైసమ్మ ఆలయమని అన్నారు. ఈ యొక్క మైసిగండి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీలో మండల ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని నాయకులు కోరారు. నూతన కమిటీ వేసి దాదాపు 20 సంవత్సరాలు అయ్యిందని అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్

పదవీకాలం పూర్తికాగానే నోటిఫికేషన జారీచేసి కమిటీలు నియమించాలి కానీ ఈ ప్రక్రియ దాదాపు 20 సంవత్సరాలుగా సాగడం లేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాల కమిటీలను వేయడం జరిగిందని, కానీ మైసిగండి దేవాలయ ఆలయ నూతన కమిటీ ఇంతవరకు రూపుదిద్దుకోలేదని అన్నారు. తెలంగాణలో ప్రముఖ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం యాదగిరి గుట్టలో కూడా అందరికి భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహా ప్రముఖ తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా ఇతర రాష్ట్రాల నాయకులకు కూడా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. కాబట్టి కేవలం మైసిగండి గ్రామ ప్రజలే కాకుండా మండల ప్రాంతానికి చెందిన ప్రజలను కూడా ఈ యొక్క ఆలయ కమిటీలో భాగస్వామ్యం చేసి ఆలయ అభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, పిప్పల యాదయ్య, సత్యం యాదవ్, సిద్దిగారి దాసు, ఏరోళ్ల శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, కర్రోళ్ళ రమేష్, నరేష్ నాయక్, జంగయ్య, శ్రీశైలం మరియు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పది వేల రూపాయల ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్ నవంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మరణించిన అశోక్, ఎక్వాయి పల్లి గ్రామపంచాయితీలో ఏదుల అలివేలు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతదేహాలకు నివాళులర్పించారు. తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు చందోజి బిక్షపతి వెంకటేష్, లక్ష్మణ్ సుమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన కులగణన దేశానికే ఆదర్శం

## టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

**కడ్తాల్ నవంబర్6,(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అసమానతను వివక్షను పేదరికాన్ని రూపుమాపడానికే తెలంగాణ జన కుల గణన నిర్ణయం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంతి రేవంత్ రెడ్డి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేరవేర్చడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాహసో పెతమైన నిర్ణయం తీసుకున్నారని ఇది దేశానికే ఆదర్శమని రోల్ మాడల్ అని రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి గార్లు పని చేసే చేతల నేతలని పౌర సమాజం సూచనలు తీసుకోవాలంటే ధైర్యం కావాలని టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా అధికారులతో కలిసి ఇంటింటికి స్టిక్కర్స్ అతికించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు జన కుల గణన ఎవ్వరు చెయ్యలేదని కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి , ఇచ్చిన మాట ప్రకారం సామజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయంలో



కుటుంబ సర్వే సందర్భంగా అధికారులతో టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

వెనుకబడిన వారికీ తగు న్యాయం చేస్తుంది అని sc st bc నిరుపేద oc లకు పూర్తి న్యాయం జరుగుతుందని రాబోవు తరాలకు దిగ్ చూసిగా గా బంగారు భవిష్యత్ గా ఉంటుందని సమ సమాజమే కాంగ్రెస్ పార్టీ ద్యేయం అని రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లు దేశ బడ్జెట్ 50 లక్షల కోట్లతో ఎవరెంతో వారికంత అనేవిధంగా కార్పొరేట్ శక్తులకు కాకుండా దేశ సంపదను ప్రజలకు పాంచాలి అనే కోణం లో రాహుల్ గాంధీ గారు రేవంత్ రెడ్డి గారు ముందుకెళ్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు పార్టీలకు అతీతంగా స్వాగటించాలన్నారు అన్నీ పార్టీలు తెలంగాణ మాదిరిగా దేశమంతా జానకులగనన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం బీజేపీ పై వత్తిడి పెంచలన్నారు ఇందులో కాంగ్రెస్ నాయకులు ప్రజలతో భాగస్వాములు అవుతూ ఇన్యుమినిరేటర్స్ అధికారులకు సహకిరించి పగడ్బందీగా జనకులగనన జరిగే విధంగా చూడాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ కార్యదర్శి పల్లె జంగయ్య J .జహార్ లాల్ K .హిరాసింగ్. K . స్టాలిన్ కిషన్ K. తులసిరామ్ R .భోని శంక ర్ తులసిరామ్ K .చిన్న J .భీమా J గోపి S .రమేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బ్లడ్ క్యాంప్



**ఆమనగల్, నవంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా, ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ & లయన్స్ క్లబ్ ఆఫ్ అమంగల్ వారి సహకారంతో శ్రీ లక్ష్మీ గార్డెన్ ఆమనగల్లో బ్లడ్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ఈరోజు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పూల మానయ్య, మాజీ మండల అధ్యక్షులు మంగ్లీ రాములు, సీనియర్ నాయకులు ఖలీల్, అబ్దుల్ ఖాదర్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, వస్పూల శ్రీశైలం, అలీం, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు వస్పూల శ్రీకాంత్, కాలే మల్లయ్య, కరీమ్, ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు ఫరీద్, దేవరశెట్టి మహేష్, శేఖర్ గౌడ్, నాజర్, ఫిరోజ్, వీరసింగ్, కృష్ణ, శిరీష్, జలాల్, చంద్రు, రహీం, మల్లేష్, హరిలాల్, రఘు, గౌస్, శివ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం



**వంగూరు, నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున ఆంజనేయ స్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి గీతా రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు హాజరై, వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సన్నాయి మేళాలు, భజంత్రీలతో ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు జరిపి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. గీతా రేవంత్ రెడ్డి గోమాతకు పూజలు చేయగా, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవియన్ రెడ్డి, సీఎం సోదరుడు కృష్ణారెడ్డి, ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి స్వగ్రామంలో ఆలయ ప్రారంభోత్సవం పండుగ వాతావరణాన్ని తెచ్చింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పుట్ట దగ్గరికి వెళ్లి నాగదేవతకు పూజలు చేశారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్ఠించడంతో పాటు, యాగాలు, హెూమాలు కూడా నిర్వహించనున్నారు.

# చింతలపల్లిలో సమగ్ర సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో కుసుమ మాధురి



**ఆమనగల్లు, నవంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మండలంలోని చింతలపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమ మాధురి స్వయంగా పాల్గొన్నారు. ప్రభుత్వం బలహీనవర్గాల అభ్యున్నతికి చేపట్టిన ఈ సర్వేలో ఆమె గ్రామాన్ని సందర్శించి, సర్వే నిర్వహణను పరిశీలించారు. సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయం, ఆధార్ కార్డు వంటి వివరాలను సేకరించి ఎక్కడ తప్పులు దొర్లకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# చుక్కాపూర్‌లో సమగ్ర సర్వే

**తలకొండపల్లి, నవంబర్ 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఎనుమినేటర్లు సాయి బాబు, సాయి నిర్వహిస్తున్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేలో భాగంగా, ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయం, ఆధార్ కార్డు వంటి సమాచారాన్ని సేకరించుతున్నారు. సర్వే నిర్వహణతో గ్రామ ప్రజలకు అభివృద్ధి పథకాల లబ్ధి అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల చైర్మన్ ప్రీతంను కలిసిన మల్లేపల్లి జగన్

**కల్వకుర్తి, నవంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు.
ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ దళిత కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్ కూడా ప్రీతంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగరి ప్రీతం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో నిరుపేద దళితుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కార్పొరేషన్ కృషి చేస్తుందని, వారికి సరైన లబ్ధి అందాలని సూచించారు. నియోజకవర్గ శాసనసభ్యులు, పార్టీ నాయకులు కలిసి సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. మల్లేపల్లి జగన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా తన నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, ప్రతి ఒక్కరిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు పాటుపడతానని వెల్లడించారు.

# కొండాపురంలో బిజెపి సభ్యత్వాల సేకరణ కార్యక్రమం

**,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కొండాపురం గ్రామంలో బూత్ నెంబర్ 234 లో సభ్యత్వాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మకూరు(ఎం) మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, జనతా పార్టీ కిసాన్ మోర్చా మాజీ మండల ప్రధాన కార్యదర్శి మంచాల కుమార్, బీజేవైఎం నాయకులు కోల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వద్దు -చిరు వ్యాపారులే ముద్దు

-కార్పొరేట్ వ్యవస్థను బహిష్కరిద్దాం

-అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపు.



**వనపర్తి నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి పట్టణం మరియు జిల్లా లోని వివిధ మున్సిపాలిటీలు బాగుపడాలంటే చిరు వ్యాపారులైన స్థానికులని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందని కార్పొరేట్ పై తాము పోరడానికి సిద్ధంగా ఉన్నామని స్థానిక యువకులు వ్యాపారవేత్తలు కదలి రావాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. వనపర్తి లో కార్పొరేట్ వ్యవస్థలు ఇలాగే విస్తరిస్తే చిరు వ్యాపారులు, బడ్జెట్సంస్థలు స్థానిక వ్యాపారుల సంస్థలు కనుమరుగవుతాయని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన ఇతర రాష్ట్రాల వ్యాపారులను పారదోలుదాం జిల్లా స్థానికులను ప్రోత్సహిద్దాం అంటూ అంటూ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, బి. ఎస్. పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, శివకుమార్, రాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర గ్రామంలో 68 ఎఫ్ జి ఎఫ్ ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ సెలక్షన్స్





**కల్వకుర్తి, నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో బుధవారం ఉదయం జిల్లా స్థాయి కోకో సెలక్షన్స్ మరియు టోర్నమెంట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తాండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఐదు జిల్లాల నుండి బాలబాలికలు పాల్గొన్నారు క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాయితి ఆశాదీప్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ క్రీడా జెండాను ఆవిష్కరించి, క్రీడాకారుల మార్చ్ పాస్ట్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ, తాండ్ర గ్రామంలో ఈ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని, వచ్చే సంవత్సరంలో ఆల్ రౌండర్‌గా ఎంపికైన క్రీడాకారులకు వారి చదువు కోసం సదుపాయాలు కల్పిస్తానని, వారు ఏ స్కూల్లో చదివినా తన సొంత నిధులతో చదువు ఖర్చు భరిస్తానని వాగ్దానం చేశారు. అతిథుల ఈ మాటలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పోటీలు నిర్వహించేందుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాంగిర్, కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులకు కోచింగ్, క్రీడా మైదానాల ఏర్పాటుకు శ్రద్ధ చూపుతారని తెలిపారు. పోటీల్లో బాలుర విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రథమ స్థానం, నారాయణపేట ద్వితీయ స్థానం, మహబూబ్‌నగర్ తృతీయ స్థానాలు సాధించాయి. బాలికల విభాగంలో నాగర్ కర్నూల్ ప్రథమ స్థానం, మహబూబ్‌నగర్ ద్వితీయ స్థానం, నారాయణపేట తృతీయ స్థానం గెలుపొందాయి. నాగర్ కర్నూల్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు విజేతలకు కప్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సామ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రకాష్, మనీ, మల్లయ్య, డకియా జెట్టి లక్ష్మి, సుభాషిని, చంద్రకళ, వరలక్ష్మి, లక్ష్మీపతి, నరేందర్ నాయక్, రమేష్, గ్రామ వార్డు మెంబర్లు ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే షురూ





**శంకర్‌పల్లి, నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బలహీనవర్గాల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి పట్టణంలో బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కలిసి తొమ్మిదో వార్డులో సర్వే ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సర్వే లక్ష్యం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. రేషన్ కార్డులు లేదా ఇతర ప్రభుత్వ పథకాల పట్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా వివరాలు సేకరించబడుతాయని తెలిపారు. జిల్లాలో 5344 మంది ఎమ్యునరేటర్లను నియమించి, ప్రతి ఎమ్యునరేటర్‌కు 150 గృహాలను కేటాయించామన్నారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపట్టిన అనంతరం, 9వ తేదీ నుండి కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, సర్వేకు ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అందరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. సర్వేలో భాగంగా ఎమ్యునరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యుల సంఖ్య, ఆదాయం, ప్రాథమిక వివరాలు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వంటి 75 ప్రశ్నలకు సమాధానాలు సేకరించనున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, సిపిఓ సౌమ్య, డిపిఓ సురేష్ మోహన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి

-ఎస్సీ బాలుర హాస్టల్ సమస్యలపై సిపిఎం జిల్లా నాయకుల డిమాండ్



**బల్మూరు నవంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బల్మూరు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్‌లో బాత్రూమ్ తలుపులు లేకపోవడం, తగినంత పరిశుభ్రత లేకపోవడంతోపాటు నీటి సరఫరా సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. “విద్యార్థులకు కావాల్సిన దుప్పట్లు ఇంకా అందలేదు, ఫిల్టర్ నీటి సదుపాయం లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇంకా, కాస్మోటిక్ చార్జీలు విడుదల కాలేదు, ఇది విద్యార్థులకు ఇబ్బందిని కలిగిస్తోంది,” అని ఆయన పేర్కొన్నారు. జిల్లా అధికారులను ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని దేశనాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు గోపాల్, నాగరాజు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణులు అంతా ఒకే కులం

-ప్రభుత్వం నిర్వహించే బీసీ కుల గణనలో తప్పులను సవరించాలి

- స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు గోపీనాథ్



**వనపర్తి నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విశ్వబ్రాహ్మణులంతా ఒకే కులం అని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణ ఫారం లో ఉన్న తప్పులను సవరించాలని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండోజు గోపీనాథ్ అన్నారు. విశ్వబ్రాహ్మణులు లేదా విశ్వకర్మ అని పిలువబడే కులములో వృత్తులు పలు రకాలుగా ఉన్నప్పటికి కులమంతా ఒకటే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ కుల గణన లో సీరియల్ నెంబర్ 75 నుంచి 79 వరకు ఉన్నటువంటి క్రమ సంఖ్యలలో కమ్మరము,వడ్రంగము, కంచరి,శిల్పి, మరియు స్వర్ణ శిల్పులు వేరువేరు కులాలుగా చూపించడము తప్పని,వీరి క్రమసంఖ్య అందరికీ కలిపి ఒకటే చూయించి వారు చేసే వృత్తులను గుర్తిస్తే మంచిదని, విశ్వబ్రాహ్మణులు విడదీసి వృత్తులను కులాలుగా చూయించడము ఏమాత్రం సరైన విధానం కాదని ఇలాంటి చర్యల వలన భవిష్యత్ తరాల్లో మా కమ్యూనిటీకి సమస్యలు వస్తాయని ఆయన అన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైబర్

# జాగ్రత్త సీనియర్ సిటిజన్స్ ఆహ్వాన కార్యక్రమం

**అచ్చంపేట నవంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్ బి కే ఫంక్షన్ హాల్ లో డి.ఎస్.పి, సీఐ, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ జాగృతి సీనియర్ సిటిజన్స్ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న లింగాల ఎస్ఐ నాగరాజు యాదవ్. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలను లక్షంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల పేర్లతో ఏమార్చి ప్రజలను దోచుకుంటున్నారు. బ్యాంకులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారు. ప్రభుత్వ పథకాల పేర్లతోనూ




మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినబడుతోంది. వర్ధమాన్ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్పీ ఒశ్వాల్(82)ను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి ఆయన నుంచి ఏకంగా 7 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు సైబర్ చోరులు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కి డయల్ చేయాలన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని సందర్శించిన ఇంచార్జి ఎంపిఓ లోకేశ్వర్ రెడ్డి

**(నీలగిరి ఎక్స్ ప్రెస్) ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా బుధవారం రోజు రాయపల్లి లింగరాజుపల్లి పల్లెర్ల కూరెళ్ళ తుక్కాపురం ఆత్మకూరు గ్రామ పంచాయతీలలో ఇన్చార్జ్ ఎంపీఓ



ఏల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి సందర్శించడం జరిగింది. అనంతరం వారు ఏన్యూమరేటర్లకు జవాబు దారీతనంతో సమగ్రమైన సమాచారాన్ని సేకరించాలని అన్నారు. వీరివెంటా ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏన్యూమరేటర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## సెల్ఫోన్ పోయిన ఆందోళన చెందవద్దు

ఎస్సై జలంధర్ రెడ్డి



**వనపర్తి నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక వనపర్తి రూలర్ పోలీస్ స్టేషన్లో బుధవారం బాధితుడికి సెల్ఫోన్ను అందజేసిన వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ సెల్ఫోన్ పోగొట్టుకున్న వాళ్లు ఆందోళన చెందవద్దని అన్నారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందకుండా మాకు ఫిర్యాదు చేస్తే CEIR ద్వారా తిరిగి పొందవచ్చునని అని ఆయన అన్నారు. ఇటీవల చోరీకి గురైన సెల్ ఫోన్ను వనపర్తికి చెందిన నీలవర్ధన్ రెడ్డికి ఆయన అందజేశారు. పోయిన సెల్ఫోన్లను, చోరీకి గురైన వాటిని త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ఎంతగానోఉపయోగపడుతుందని ఎస్ఐ తెలిపారు, అనంతరం బాధితులు నిలవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పోగొట్టుకున్న ఫోన్ దాదాపు పది రోజుల లో తిరిగి సపొందడం చాలా ఆనందంగా ఉందని, సెల్ఫోన్ అందించిన సబ్ ఇన్స్పెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## జాబు మేళ




**నాగర్ కర్నూల్, నవంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో కేఎల్ టెక్నికల్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 100 వేర్ హౌస్ అసోసియేట్స్, సెక్యూరిటీ సూపర్వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహించబడుతుంది.

తేదీ: 8/11/2024

**సమయం:** ఉదయం 10:30 నుండి

**ప్రదేశం:** నేషనల్ ఐటిఐ కళాశాల, మెయిన్ రోడ్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, నాగర్ కర్నూల్

**అర్హతలు:** పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ పాస్ చేసినవారు, వయస్సు 18–35 సంవత్సరాల మధ్య ఉండాలి.

**విశేషాలు:**

-పురుష అభ్యర్థులకు ప్రాధాన్యత

-జీతం: రూ. 16,000

-ఈఎస్ఐ మరియు పిఎఫ్ సౌకర్యాలు

-50 కిలోమీటర్ల పరిధిలో రవాణా సౌకర్యం

**ఉద్యోగ స్థలం:** శంషాబాద్ లోని కేఎల్ గ్రూప్ వారి అమెజాన్ వేర్ హౌస్. ఇతర వివరాలకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చు: ఫోన్ నంబర్లు: 9701200819, 9885462005

## భూమి కొరకు ఆందోళన బాట పట్టిన తర్నికల్ రైతులు

– రైతుల పక్షాన నిలిచిన బీజేపీ నాయకులు తల్లోజూ ఆచారి

**కల్వకుర్తి, నవంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో రైతులు భూముల హక్కులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 120 మంది రైతులు 275 ఎకరాల భూమిని సాగుచేస్తున్నారు, ఇది వందేళ్లుగా వారి పూర్వీకులు నుండి సాగు చేసే భూమిగా ఉంది. అయితే, భూములకు సంబంధించి పేర్ల మార్పిడి జరుగుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. రైతులు భూములు "భూ బకాసురుల" చేతుల్లోకి వెళ్ళిపోతాయేమోనన్న భయంతో ఆందోళన చెందుతున్నారు. వారి భూములకు సంబంధించి హక్కులు కోల్పోతామన్న ఆశంకతో వారు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి రైతులకు మద్దతుగా నిలబడ్డారు. ఆయన రైతులకు భరోసా ఇస్తూ, "మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను, ఆందోళన చెందకండి" అంటూ వారికి నమ్మకం కల్పించారు.

## 12 గంటల్లో 10 వేల డాలర్లు పెరిగిన బిట్ కాయిన్ ధర



**(నీలగిరి ఎక్స్ ప్రెస్)/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

12 గంటల్లో 10 వేల డాలర్లు పెరిగిన బిట్ కాయిన్ ధర

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపిస్తున్నాయి. ట్రంప్ గెలుపుతో అన్ని దేశాల స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. బిట్ కాయిన్ ధర ఒకేసారి భారీగా పెరిగింది. అమెరికాలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అయిన సమయంలో 63 వేల 467 డాలర్లుగా ఉన్న బిట్ కాయిన్ ధర కాబోయే అధ్యక్షుడు ట్రంప్ అని డిసైడ్ కాగానే ఏకంగా 73 వేల 605 డాలర్లకు చేరుకుంది. అంటే 12 గంటల్లోనే 10 వేల డాలర్లు పెరిగింది.

# అచ్చంపేట పట్టణ కేంద్రంలో 9వార్డ్ లో చేపట్టిన కుల గణన సర్వే ప్రారంభోత్సవం

- సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొన్నారు.



**అచ్చంపేట నవంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈ సంధర్భంగా మాట్లాడుతూ కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చాము. ఇచ్చిన హామీని నేర వేరుస్తున్నాము నేడు కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. నేటి నుంచి ఈనెల 8 వరకు మూడు రోజులపాటు ఇండ్ల జాబితా నమోదు (హౌస్‌లిస్టింగ్) కార్యక్రమం చేపడుతారు అన్నారు. గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామం (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్–1, పార్ట్–2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు రఘురాం, వార్డ్ ఇంచార్జ్ రాములు, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# హిందూ స్మశానవాటిక వెంటనే ఏర్పాటుచేయాలి

-బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము



**వనపర్తి నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం లో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని బుధవారం కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. సుమారు 300 సం,, రాలు గా వనపర్తి గ్రామస్థాయి నుంచి నేడు జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందినప్పటికీ ఇంతవరకు హిందువులకు స్మశాన వాటిక సక్రమంగా లేదని వారన్నారు. ఉన్నదానిలో హిందువుల స్మశాన వాటికను నూతనంగా ఏర్పాటు చేయకపోతే ఖనన సంస్కారాలకు అనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారు

.వనపర్తి పట్టణంలో ఇదివరకే మతాలవారికి స్మశాన వాటికలు వున్నా పట్టణంలో అత్యధిక జనాభా వున్నా కూడా హిందూ స్మశానవాటిక లేకపోవడం సిగ్గుచేటుగా వున్నది. ప్రస్తుతం పట్టణంలో జనాభాకు అనుగుణంగా స్థలం కేటాయించకుండా కేవలం కంటితుడుపుగా కొంత స్థలం కేటాయించగా అట్టి స్థలంలో ఖననం కొరకు త్రవ్వగా ఇదివరకే ఖననం చేసిన పుర్రెలు బయటపడుతున్నవి. మరియు దహనసంస్కారాలకు అక్కడ పనిచేసేవారు 20 నుండి వేల రూపాయల దాకా డిమాండ్ చేస్తుండంతో మధ్యతరగతివారు పేదవారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని రాజకీయ పార్టీలు, గత ప్రజా ప్రతినిధులు సనపర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గొప్పలు. చెప్పుకుంటున్నారు. కానీ ఎవరైన మరణిస్తే 6 అడుగుల స్థలం లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడినవి. ఇప్పుడున్న స్మశానవాటికలో కనీస సౌకర్యాలు లేవు. నీటివసతి, మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకొనుటకు కావలసిన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి పట్టణంలో పరిసర ప్రాంతాలలో భూముల ధరలు విపరీతంగా పెరిగినందున ప్రయివేట్ స్థలాల్లో ఖనన సంస్కారాలు చేయనీయడంలేదు.

కావున వనపర్తి పట్టణ జనాభాను పరిగణలోకి తీసుకుని నూతనంగా స్మశాన వాటిక ఏర్పాటు చేసి మౌళిక వసతులు ఏర్పాటు చేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించగలరని కోరుచున్నాము. ఇట్టి సమస్యపై తక్షణమే స్పందించగలరని కోరుచున్నాము. లేనిచో ఇట్టి సమస్యపై భారతీయ జనతాపార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, నిరాహారదీక్ష కార్యక్రమాలు చేపట్టగలమని తమరికి మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు సుమిత్రమ్మ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర రెడ్డిఓ బి సి పట్టణ అధ్యక్షుడు కాటమను కృష్ణ గౌడ్ బత్తిని మధు వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బిజెపి చాణక్య నారాయణ రాములు గోవిందు సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# కళ్ళ ముందు కనబడుతున్న సమస్యలను పరిష్కరించండి

-కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన గంగవరం



**వనపర్తి నవంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో కళ్ళ ముందు బోలెడు సమస్యలు కనబడుతున్నాయని ఈ సమస్యలను పరిష్కరించాలని వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు బుధవారం వనపర్తి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో పలు వ్యాపార సంస్థలు, బ్యాంకులు పెద్ద పెద్ద భవనాలు అండర్ గ్రౌండ్ లో పార్కింగ్ స్థలాలు ఉన్నప్పటికీ వారి వినియోగదారులకు అనుమతించకపోవడం ఒకవైపు, కొందరు అనుమతించిన వినియోగదారులకు అవగాహన రాహిత్యం కావచ్చు,నిర్లక్ష్యం మూలంగానూ సామాజిక స్పృహ లేకపోవడం మరియు మున్సిపల్ అధికారుల హెచ్చరికలు లేకపోవడం కారణంగా రోడ్డులకు ఇరువైపులా వాహనాలను నిలుపుచున్నారు గతంలో పోలీసు వ్యవస్థ, కనీసం సాయంత్రం వేళలో పెట్రోలింగ్ ద్వారా కొంత నివారించేది ఈ సమస్యను, కానీ ఇప్పుడు చాలా ఇబ్బందికర పరిస్థితిలో వాహనదారులు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు. శానిటరీ విషయానికొస్తే పూర్తి లోపాలు ఉన్నాయని, పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం విపరీతంగా పెరిగిందని, ప్రజలకు సరిపోయిన స్లోబ్ కాంప్లెక్స్ లేవని, ఉన్న వాటిని సక్రంగా ప్రజలు వినియోగించుకోవడంలేదని, బహిర్గత ప్రాంతాలలో మల,మూత్ర విసర్జనలు చేస్తున్నారని, కొన్ని ప్రాంతాలలో తమ పెంపుడు జంతువుతో మల మూత్ర విసర్జనలు చేయిస్తున్నారని పబ్లిక్ ప్లేస్ లో బస్టాండ్లు రోడ్ల వెంబడి, నివాస ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఉమ్మియడం, అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవట్లేదని ఈ సమస్యలు చిన్న చిన్నవే కానీ వీటివల్ల మన పట్టణానికి ఉన్న పేరు ప్రతిష్టలు దెబ్బతింటాయని ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన అన్నారు. వీటికి కొన్ని పరిష్కార మార్గాలను ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు సూచిస్తే బాగుంటుందని ఇవి పెద్ద ఖర్చుతో కూడుకున్నవేమి కావు కేవలం అధికారులు మనసు పెడితే సరిపోతుందని ఆయన అన్నారు. గోడ పత్రిక ద్వారా కానీ, వాల్ పెయింట్ రూపంలో గానీ, హెచ్చరికల బోర్డు ద్వారా గాని కొంతవరకు వీటిని నివారించవచ్చని ఈ సమస్యలను నివారించే ప్రయత్నం చేయాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన అన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి






**రఘునాథపల్లి/ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రఘునాథపల్లి గ్రామానికి చెందిన చింత కింది ఎల్లయ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. స్థానిక ఎస్సై డి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లి గ్రామానికి చెందిన చింతకింది ఎల్లయ్య (70) బుధవారం తెల్లవారుజామున 5:30 గంటలకు లేచి హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై వాకింగ్ కి వెళ్లగా రఘునాథపల్లి శివారులో ఉన్న వై కుమార్ పెట్రోల్ బంకు సమీపంలో జనగామ నుండి హనుమకొండ వైపుకు వెళ్ళు గుర్తు తెలియని వాహనంను నడుపు వ్యక్తి అతివేగంగా ఆ జాగ్రత్తగా నడిపి రోడ్డు పక్కన వాకింగ్ చేస్తున్న ఎల్లయ్యకు ఢీకొట్టగా ఎడమ చేతికి, కడుపులో కుడి కాలుకు తీవ్ర గాయాలు కాగా రోడ్డుపై వెళ్ళు వ్యక్తి ఫిర్యాదు తండ్రి ఫోన్ నుండి ఫిర్యాదుడికి ఫోన్ చేసి చెప్పగా ఫిర్యాది అతని భార్య వరలక్ష్మి ఇద్దరు కలిసి తన తండ్రిని 108 అంబులెన్స్ లో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ ఉదయం 7 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు...

# గాయం ఇబ్బంది పెడుతోంది



టాలీవుడ్ హీరోయిన్ చాందిని చౌదరి కొన్ని రోజులుగా గాయంతో బాధపడుతున్నారు. దాంతో కొన్నాళ్లు షూటింగులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని చాందిని స్వయంగా తన ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్ట్ చేశారు. 'కొన్నాళ్ల క్రితం నాకు ఓ గాయమైంది. దాన్ని పెద్దగా పట్టించుకోకుండా షూటింగ్స్‌లో పాల్గొన్నాను. ఇప్పుడు ఆ గాయం తిరగబెట్టింది. షూట్ కోసం వెళ్తుంటే మరింత నొప్పిగా అనిపిస్తోంది. దీంతో అన్నింటికీ కొన్నాళ్లు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను' అని ఆ పోస్టులో చాందిని పేర్కొన్నారు. 'కలర్ ఫొటో' మూవీతో గుర్తింపు తెచ్చుకున్న చాందిని... గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్ చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం బాలకృష్ణ కొత్త సినిమాలో నటిస్తున్నారు.





# రివాల్వర్‌తో రెడీ

నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తి సురేశ్ వరుస సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఈ భామ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం రివాల్వర్ రీటా . చంద్రు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రివాల్వర్ రీటా పంపిణీ హక్కులకు సంబంధించిన వార్త నెట్టింట వైరల్ అవుతోంది ఈ సినిమా తెలుగు పంపిణీ హక్కులను హాస్య మూవీస్ నిర్మాత రాజేశ్ దండా దక్కించుకోగా.. కర్ణాటక హక్కులను బెంగళూరు కుమార్ ఫిలిమ్స్ దక్కించుకుంది. కీర్తిసురేశ్ సినిమాకు క్రేజీ ఎలా ఉందో తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీలో రాధికాశరత్ కుమార్, అజయ్ ఘోష్, సునీల్, జాన్ విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల లాంఛ్ చేసిన విడుదల చేసిన రివాల్వర్ రీటా టీజర్ కీర్తి సురేశ్ మార్క్ హ్యూమర్ టచ్‌తో యాక్షన్ పార్టుతో స్టన్నింగ్‌గా సాగుతోంది. కీర్తి సురేశ్ మార్కెట్‌లో కూరగాయలు కొంటుండగా.. పాత అంబాసిడర్ కారులో ఉన్న దొంగలునుంచి ఆమెను చూస్తారు. కారులో కీర్తిసురేశ్ దగ్గరకు వచ్చి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కెళ్తారు. ఆ తర్వాత వారిని వెంబడించిన కీర్తిసురేశ్ రివాల్వర్ రీటాగా మారుతుంది. ఇంతకీ రివాల్వర్ రీటా ఏదైనా మిషన్‌లో పాల్గొంటుందా.. ? అనేది సస్పెన్స్ లో పెడుతూ సాగే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.

# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి

రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.






# మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు

ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వాహకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హోస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# నువ్వు నా హృదయాన్ని టచ్ చేశావ్..

రీసెంట్ డేస్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ముఖ్యంగా ఈ దీపావళికి ప్రధానంగా మూడు సినిమాలు విడుదలయ్యాయి. అమరన్, క, లక్కీ భాస్కర్ సినిమాలు దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఈ మూడు సినిమాలు మంచి విజయుగాన్ని అందుకున్నాయి. ఇక అమరన్ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందిమేజర్ ముకుంద్ వరదరాజన్ పోరాట కథ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టింది. శివకార్తికేయన్–సాయి పల్లవి జంట నటించిన ఈ సినిమా థియేటర్లను దద్దరిల్లేలా చేస్తోంది. అమరన్ విడుదలైన రోజు నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంది. రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించిన అమరన్‌ను ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు కూడా చాలా మంది అభినందిస్తున్నారు. తాజాగా స్టార్ హీరోయిన్ జ్యోతిక సినిమాని, నటి సాయి పల్లవిని మెచ్చుకున్నారు.దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి అద్భుతంగా రూపొందించారని, జై భీమ్ తర్వాత తాను చూసిన మరో తమిళ క్లాసిక్ అమరన్ అని జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొంది. నటుడు శివకార్తికేయన్ నటనను కూడా ప్రశంసించారు జ్యోతిక. అలాగే సాయి పల్లవిని కొనియాడుతూ, చివరి పది నిమిషాల్లో నువ్వు అద్భుతంగా నటించావు. నిన్ను చూసి గర్వపడుతున్నాను అని రాసుకొచ్చారు జ్యోతిక. ఇదిలా ఉంటే, మేజర్ ముకుంద్ భార్య ఇందు రెబెక్కా త్యాగాన్ని కూడా జ్యోతిక ప్రస్తావించారు." 'అమరన్ బృందానికి సెల్యూట్. దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి మీరు సృష్టించిన అద్భుతం ఇది. జైభీమ్ తర్వాత తమిళంలో మరో క్లాసిక్. శివకార్తికేయన్‌కు అభినందనలు. ఈ పాత్రను చేయడానికి మీరు చేసిన కృషి, శ్రమను నేను ఉహించగలను. సాయి పల్లవి ఎంతటి గొప్ప నటి. మీరు చివరి 10 నిమిషాల్లో నా హృదయాన్ని, శ్వాసను ఆపేశారు. నిన్ను చూసి గర్విస్తున్నాను. శ్రీమతి ఇందు రెబెక్కా వర్గీస్ మీ త్యాగం, సానుకూలత మా హృదయాలను తాకాయి అలాగే మా ఆత్మలను వెలిగించాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్ –ప్రతి పౌరుడు మీ పరాక్రమాన్ని జరుపుకుంటారు. మేము మా పిల్లలను మీలాగే పెంచాలనుకుంటున్నాము. భారత సైన్యానికి ఇది సముచితమైన నివాళి. జై హింద్, దయచేసి ఈ డైమండ్ ప్రేక్షకులను మిస్ అవ్వకండి అని జ్యోతిక రాసుకొచ్చారు..